నేటి దినపత్రిక
సూర్య
తూర్పు గోదావరి
బుధవారం | జనవరి 30, 2019 | పేజీలు 8

## అరుణ్‌కుమార్‌కు 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ'



మేజర్‌న్యూస్, కాకినాడ : కడపలోని కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కాలేజీ ఈసిఈ విభాగం నందు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న డి. అరుణ్‌కుమార్‌కు జెఎన్టీయుకె పిహెచ్‌డి లభించింది. పరిశీలకుల బృందం సిఫార్సు మేరకు డి.అరుణ్ కుమార్ సిద్ధాంత వ్యాసం "ల్యాండ్ యూజ్ / ల్యాండ్ కవర్ క్లాసిఫికేషన్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్ ఇమేజస్ యూజింగ్ గ్రాన్యులర్ న్యూరల్ నెట్‌వర్క్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు స్పేషియల్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎస్ఐటి) విభాగంలో లభించినది. అరుణ్ కుమార్ తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ఎస్ఐటి విభాగాధిపతి & బిఓఎస్ ఛైర్మన్ డా॥ కె.పద్మకుమారి మరియు కర్ణాటక రాష్ట్రం బెంగుళూర్‌లోని ఇండియన్ స్టాటిస్టికల్ ఇనిస్టిట్యూట్ సిస్టం సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ యూనిట్ (ఎస్ఎస్ఐయు) విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా॥ సరోజ్ కె.మెహర్ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.